17 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

సూర్య

అనంతపురం | శ్రీ సత్యసాయి

సోమవారం | 12 ఫిబ్రవరి 2024 | పేజీలు 9

శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో

# హైకోర్టు జస్టిస్ బి.శ్యాంసుందర్..

– హైకోర్టు జస్టిస్ దంపతులకు ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభ స్వాగతం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహెూబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధికి చేరుకున్న హైకోర్టు జస్టిస్ బి. శ్యాంసుందర్ దంపతులు శ్రీవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఆదివారం ఆలయానికి చేరుకున్న హైకోర్టు జస్టిస్ బి. శ్యాంసుందర్ దంపతులను ఆలయ అధికారి కె. విజయ్ కుమార్, ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులు, అర్చకులు మయూరం

మిగతా 2లో

అమ్మో.. "104 వీర"నా,

# జర జాగ్రత్త!!

- రతి కలాపాల్లో ఒక్కొక్కరికి ఒక్కో నెంబర్...
- ప్రభుత్వ' ప్రైవేటు ఆసుపత్రుల్లో అమాయకులే టార్గెట్
- కోటీశ్వరుడిగా కలరింగ్ ఇస్తూ మోసాలు..
- ఉద్యోగం పోయినా ధర్మాస్పత్రిలో ఆగని దర్బార్..

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** హాలో నేను 104 వీరాను ఇది నా నంబర్..మేడం మీరు చాలా కష్టపడి పని చేస్తారు, మీ వల్లే మీ కుటుంబం బాగా ఉండొచ్చు. మీరు చాలా అందంగా ఉన్నారు. ప్రభుత్వ, ప్రవేట్ ఆసుపత్రులలో ఏ పని ఉన్నా చెప్పండి.. చేసి పెడతాను అని అంటూ మాయ మాటలు చెబుతాడు. కోటీశ్వరుడులా కలరింగ్ ఇస్తా ఉంటాడు. ఎవరి దగ్గర ఎలా నటించాలో వీరాకు తెలిసినంత మరెవ్వరికీ తెలియదన్నది పెద్దాసుపత్రిలో విశ్వసనీయ వర్గాల సమాచారం.







### నమ్మించి మోసం చేయడంలో వీర స్టైల్ వేరు..

లోబర్చుకొని బ్లాక్‌మెయిల్... అమాయకుపు నిరుపేద ఆడపడుచులే ఇతని టార్గెట్. వారిని అన్ని విధాల ప్రలోభాలకు గురి చేసి శారీరకంగా లోబరుచుకొని బ్లాక్‌మెయిల్ చేయడంలో ఇతనికి ఇతనే సాటి. అప్పట్లో ఉన్నతాధికారుల వద్ద బాగా ఉండేవాడని అయితే వక్రబుద్ధి బయటపడడంతో ఉద్యోగం నుండి తొలగించబడ్డారని తెలిసింది.

అయినా ఇతనిలో మార్పు రాలేదని, వక్ర ఆలోచనల్లో ఎంత తెలివైనోడు అంటే ఒక్కొక్కరికి ఒక్కొక్క నెంబర్ ఇచ్చి రతి కలపాలు సాగిస్తూ ఉంటాడనీ తెలిసింది. చేసేది చిరు ఉద్యోగం అయితే కోటీశ్వరుడుగా అందరినీ మరిపించి తన ట్రాప్ లో వేసుకునే వాడిని తెలిసింది. ఇతని కారణంగా బాధించబడిన ఎందరో ఆడపడుచులు బయటకు చెప్పుకోలేక లోలోన మథనపడి, ఉద్యోగం నుండి ఆయనను తొలగించినప్పుడు ఎంతో సంతోష పడినవారు లేకపోలేదు. చింత చచ్చినా పులుపు చావలేదు అన్నట్టుగా నేటికీ ధర్మాస్పత్రిని తన అక్రమాలకు అడ్డాగా మార్చుకొని రుబాబు ప్రదర్శిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం జిల్లా సర్వజన వైద్యశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఇలాంటి చీడ పురుగులపై కఠిన చర్యలు తీసుకునేలా చూడాలని పలువురు ఆసుపత్రి వర్గాలు కోరుతున్నారు.



# జిల్లాలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్లు

– గ్రామాలు, పట్టణ కాలనీలలో తనిఖీలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాలతో పోలీసులు జిల్లా వ్యాప్తంగా ఆదివారం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు చేపట్టారు. డీఎస్పీలు, సి.ఐ లు, ఎస్సైల ఆధ్వర్యంలో పోలీసులు పాత నేరస్తులు, రౌడీషీటర్లను మరియు కర్నాటక మద్యం, నాటు సారా, గుట్కా నియంత్రణ కోసం అనుమానితుల/ పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో మరియు పశువుల పాకలు, గడ్డి వాము ప్రాంతాలలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానితుల వివరాలను లోతుగా చెక్ చేశారు. ఆయా గ్రామాలలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. గ్రామసభలు నిర్వహించి ప్రశాంతంగా జీవించాలని సూచనలు చేశారు. ఎలాంటి అల్లర్లకు వెళ్లకూడదని హెచ్చరించారు. సాయంత్రం... జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రతా నిబంధనల ఉల్లంఘనదారులపై చర్యలు తీసుకున్నారు. ఏవీ అక్రమ రవాణా జరుగకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.

కాంగ్రెస్ పార్టీని రక్షించుకునే ప్రయత్నంలోనే

# కెవిపి అసత్య ప్రచారాలు

- సూట్ కేసులు మార్చే పార్టీ కాంగ్రెస్సే
- వైసీపీని మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చేందుకే డ్రామాలు
- బిజెపి జాతీయ కార్యదర్శి సత్య కుమార్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర విభజన సమయంలో మాట్లాడని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కెవిపి రామచంద్ర రావు పదేళ్లలలో రాష్ట్రంలో ఎక్కడ పర్యటించకుండా ఇప్పుడు ఎన్నికల ముందు వచ్చి కాంగ్రెస్ పార్టీని రక్షించుకొనే ప్రయత్నంలో బిజెపి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేయడం సరైంది కాదని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ విమర్శించారు. ఆదివారం అనంతపురం నగరంలో స్థానిక వసతి గృహంలో బిజెపి జాతీయ కార్యదర్శి వై. సత్య కుమార్, జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సత్య కుమార్ మాట్లాడుతూ

వివరాలు 4లో



# వైసీపీలోనే వాల్మీకులకు గుర్తింపు : మున్సిపల్ చైర్ పర్సన్



హిందూపురం మేజర్ న్యూస్: రాష్ట్రంలోని అన్నిరాజకీయ పార్టీలు వాల్మీకులను ఓటు బ్యాంకుగా వాడుకొని వదిలేశారు తప్ప వారిని అభివృద్ధి చేసింది శూన్యమని, అయితే వైయస్సార్సీపి అధినేత సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంతో దృఢ సంకల్పంతో వాల్మీకులను గుర్తించి ప్రజా ప్రతినిధులనుచేసి వారికి కూడా సమాజంలో మంచి గుర్తింపు నిచ్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని మున్సిపల్ చైర్పర్సన్ ఇంద్రజ పేర్కొన్నారు.

వివరాలు 2లో



## కొల్లాపురమ్మ గుడి నిర్మాణానికి రూ. పదివేలు విరాళం

శింగనమల మేజర్ న్యూస్ : శింగనమల మండలం వెస్ట్ నరసాపురం గ్రామపంచాయ తీ చిన్నజలాలపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి కొల్లాపూరమ్మ దేవాలయ నిర్మాణానికి తెలుగు యువత రాష్ట్ర అధికా ర ప్రతినిధి దండు శ్రీనివాసులు రూ.10 వేలు విరాళాన్ని ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మహీపతి, రాము మురళి చలపతి తెలుగుదేశం పార్టీ నాయకులు దాసరి గంగాధర్ మాజీ ఎంపీటీసీ కుళ్ళాయప్ప శింగనమలనియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, దండు ప్రకాష్, రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపప్పూరు పోలీసుల దాడులు

**- 13 మంది పేకాటరాయుళ్లు అరెస్టు... రూ. 1,04,010/- నగదు స్వాధీనం**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు పెద్దపప్పూరు పోలీసు లు పేకాట స్థావరంపై దాడులు నిర్వహించారు. తాడిపత్రి డీఎస్పీ సి.ఎం గంగయ్యకు రాబడిన సమాచా రం మేరకు యాడికి సర్కిల్ సి.ఐ ఎస్ కె రోషన్, పెద్దపప్పూరు ఎస్సై శరత్ చంద్ర ఆధ్వర్యంలో పోలీసులు చింతలపల్లి గ్రామ శివార్లలోని తోటలో పేకాట ఆడుతున్న 13 మంది పేకాటరాయుళ్లు అరెస్టు... రూ. 1,04,010/- నగదు స్వాధీనం చేసుకున్నారు.

## సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య..



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఆత్మకూరు మండలం మదిగుబ్బ గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి ప్రభాకర్ రెడ్డి (26) ఆదివారం ఉదయం ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్న అతను ఇంటి వద్దనే ఉంటూ పని చేస్తున్నాడు. శనివారం రాత్రి గురుకుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి యత్నించగా, ఆదివారం ఉదయం వారి కుటుంబ సభ్యుల కు గమనించి స్థానిక నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో గుర్తు తెలియని వృద్ధురాలు మృతి..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్:నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో గుర్తు తెలియని వృద్ధురాలు ఆదివారం ఉదయం మృతి చెందింది. గత కొన్నేళ్లుగా ఆసుపత్రిలో ఉంటూ జీవనం సాగిస్తున్న వృద్ధురాలు ఆదివారం ఉదయం అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గమనించి స్థానికులు ఆసుపత్రి వర్గాలకు సమాచారం. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. యాచక వృత్తి చేసు కుంటూ జీవనం సాగిస్తున్న ఆమె అనారోగ్యంతో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతదేహా న్ని నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న మార్చురీ లో భద్రపరిచినట్లు వెల్లడించారు. తగిన ఆనవాళ్ళతో ఆసుపత్రి వర్గాలను సంప్రదిస్తే మృతదేహాన్ని అప్పగించడం జరుగుతుందన్నారు.



### శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో

# హైకోర్టు జస్టిస్ బి.శ్యాంసుందర్..

మొదటి పేజీ తరువాయి

బాలాజీ చార్యులు ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభ స్వాగతం పలికారు. తొలుత మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుము వారు ఆలయము చుట్టూ ప్రదక్షణలు జరిపారు. అనంతరం జస్టిస్ బి శ్యాంసుందర్ దంపతులు, వారి కుటుంబ సభ్యుల నామ గోత్రాలపై అర్చకులు శ్రీవారి చెంత ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి ఆశీర్వచనం అందించి దంపతులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. తదుపరి హైకోర్టు జస్టిస్ బి. శ్యాంసుందర్ దంపతులను స్వామి శ్వేత వస్త్రంతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఆలయ ప్రధాన అర్చకులు జస్టిస్ బి శ్యాంసుందర్ దంపతులకు ఆలయ చరిత్ర, స్వామి విశిష్టతను వివరించారు. ఉరవకొండ జూనియర్ సివిల్ జడ్జ్ దుర్గా కళ్యాణికి ఆలయ అర్చకులు స్వామి ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ అర్బన్ సీఐ సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీలోనే వాల్మీకులకు గుర్తింపు : మున్సిపల్ చైర్ పర్సన్

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలోని నూతన వాల్మీకి దేవాలయంలో ఆదివారం వాల్మీకుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక పార్లమెంట్ వైసిపి అభ్యర్థి బోయ శాంతమ్మ హాజరై వాల్మీకుల సమక్షంలో మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేశారు. జై వాల్మీకి జై జై వాల్మీకి, వాల్మీకి మహారాజ్ కి జై అనే నినాదాలు చేశారు. వాల్మీకులు ఎంతో ఆనందోత్సవాల నడుమ బాణా సంచారాలు పేల్చుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైసిపి పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మకు క్రైన్ సహాయంతో గజమా లవేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ అధ్యక్షతన వాల్మీకుల ఆత్మీయ సమావేశంలో నిర్వహించారు.మున్సిపల్ చైర్పర్సన్ ఇంద్రజ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా హిందూపురం టిడిపికి కంచుకోటగా ఉందని ఆ పార్టీ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని అయితే అత్యధిక ఓటు శాతం ఉన్న వాల్మీకుల వల్లనే టిడిపి కంచు కోటగా మారిందన్న విషయం పార్టీ నాయకులు మరవకూడదన్నారు, అయితే వాల్మీకులను ఓటు బ్యాంకుగా వాడుకుని కంచు కోటగా మలుచుకున్నారు తప్ప వారిగూర్చి పట్టించుకోనే నాథుడే లేడన్నారు, అదే సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంతో దృఢ సంకలసంకల్పంతో అత్యధిక వెనుకబడిన వాల్మీకులను గుర్తించి వారిని అన్ని రంగాల్లో పైకి తీసుకురావాలన్న సంకల్పంతో వారిని ప్రజాప్రతినిధులు చేసి చట్టసభలకు పంపిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి కె దక్కిందని గంటా పంతం గా తెలిపారు, తాను ఒక వాల్మీకి కులానికి చెందిన సాధారణ మహిళ అలాంటి మహిళను గుర్తించి మున్సిపల్ చైర్ పర్సన్ చేయడం ఎంతో హర్షించ దగ్గ విషయమని దీంతో వాల్మీకులు సీఎం జగన్మోహన్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటారని తెలిపారు. పార్లమెంట్ వైసిపి అభ్యర్థి బోయ శాంతమ్మ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంతో సదుద్దేశంతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల వారికి అన్ని రంగాల్లో ప్రాధాన్యతిస్తున్నారని ఇందులో ప్రధానంగా చట్టసభలకు పంపుతున్నారన్నారు, ఇందులో భాగంగానే వెనుక బడిన వర్గాల్లో వాల్మీకి కులం ఒకటనీ ఆ కులానికి పై కి తీసుకురావాలన్న ఉద్దేశంతో ఆర్థికంగా ,సామాజికంగా, రాజకీయంగా ఎదగడానికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు, అన్ని రాజకీయ పార్టీలు వాల్మీకులను ఓటు బ్యాంకుగా వాడుకొని ఆ తర్వాత వారిని ఏమాత్రం పట్టించుకోరని అయితే అందుకు భిన్నంగా సీఎం జగన్మోహన్ రెడ్డి వాల్మీకుల ను గుర్తించి అన్నింటిలో సమన్యాయం చేశారని తెలిపారు, సీఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో వాల్మీకులను వార్డ్ మెంబర్ స్థాయి నుండి ఎంపీటీసీ , సర్పంచ్, ఎంపీపీ, జిల్లా పరిషత్ చైర్మన్ లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ,రాష్ట్ర మంత్రులను చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు, వాల్మీకులందరూ సీఎం జగన్మోహన్ రెడ్డికి రుణపడి ఉన్నారని దీన్ని దృష్టిలో పెట్టుకొని వాల్మీకులందరూ వైఎస్సార్ సీపీకి మద్దతు పలకాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె సూచించారు, బోయ కులానికిచెందిన ఓ మహిళను గుర్తించి పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించడం ఎంతో సంతోషమని ఆశీర్వాదాలతో గెలుపొంది మీకు సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు, సీనియర్ వైసీపీ యువ నాయకుడు ముదిరెడ్డిపల్లి రామంజి మాట్లాడుతూ నియోజవర్గంలో అత్యధిక శాతం వాల్మీకులు ఉన్నారని ఎవరు గెలుపొందినప్పటికీ తమ ఓట్లే కీలకంగా మారుతాయని దీన్ని దృష్టిలో పెట్టుకొని రాబోవు ఎన్నికల్లో వాల్మీకులందరూ ఐకమత్యంగా పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోయ శాంతమ్మకు తమ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు, ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు డి ఆర్ జి శ్రీనివాసులు, ముద్ద రంగప్ప, వైసిపి కౌన్సిలర్ నాగమణి, నాయకులు లోకేష్, లక్ష్మీనారాయణ, చిరంజీవి, శ్రీనివాసులు, సునీతమ్మ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి కిటికీ అద్దాలు పగలగొట్టిన యువకుడు..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ వార్డుకు సంబంధించి కిటికీలను నగరంలోని నందమూరి నగర్ కు చెందిన యువకుడు అద్దాలను పగలగొట్టాడు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగంలో యువకుడి తండ్రి అబ్దుల్ ఘని చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. దీంతో మనస్థాపానికి లోనైనా యువకుడు సాదిక్ వలి మనస్థాపనతో కిటికీ అద్దాలను పగలగొట్టాడు. దీంతో సమా చారం తెలుసుకున్న అవుట్ పోస్ట్ పోలీసులు సాకే త్రిలోక్నాథ్, దేవా, సుభాన్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి వివరాలు సేకరించారు.



## ముస్లిం ఐక్యవేదిక నాయకులకు సన్మానం..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్లో పి హెచ్ఆర్సి జాతీయ అధ్యక్షుడు నాగేం ద్ర ఆధ్వర్యంలో ఆదివారం ముస్లింల ఐక్యవేదిక నాయకులకు ఆత్మీయ సమ్మేళన సన్మానం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పి.హెచ్.ఆర్. సి జాతీయ అధ్యక్షుడు నాగేంద్ర, ప్రముఖ న్యాయవాది పద్మజా, పిహెచ్ఆర్సి రాష్ట్ర అధ్యక్షులు సైఫుద్దీన్,12వ డివిజన్ బాబా ఫక్రుద్దీన్, ప్రముఖ వ్యాపారవేత్త రియాజ్ తమ విలువైన సలహాలు సూచనలు ముస్లిం ల ఐక్యవేదిక నాయకులకు వివరించారు. ఎల్లవేళలా చట్ట పరిధిలో మేము మీ వెంట ఉంటామని అన్నారు. ముస్లింల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు షేక్ నిజాం మాట్లాడుతూ పిహెచ్ఆర్సి జాతీయ అధ్యక్షులు నాగేంద్ర కి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ రోజుల్లో సమాజంలో ఎంతోమంది తమ వంతుగా అభాగ్యులకు సహాయ సహకారాలు అందిస్తూ మానవసేవే మాధవ సేవగా జీవిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ముస్లింల ఐక్యవేదిక నాయకులకు నాగేంద్ర సన్మానించడం మాలో మరింత ఉత్సాహనీ నింపారని కొనియాడారు. రాబోయే రోజుల్లో మా కమిటీ సభ్యులందరం కలిసి దేశం గర్వపడే విధంగా సమాజ సేవలో ప్రతి ఒక్కరు సేవాగుణంతో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లింల ఐక్యవేదిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఓట్లు అడిగే హక్కు తెలుగుదేశం పార్టీకే ఉంది

**- మాజీ మంత్రి కాల్వ శ్రీనివాస్**

**డి హీరేహాళ్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి, ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజా సమస్యలు తీర్చిన తెలుగుదేశం పార్టీ, ప్రజలను ఓట్లు అడిగే హక్కు టిడిపి కుందని మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు అన్నారు. మండల పరిధిలోని హొసగుడ్డం గ్రామం నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంబంధించిన 69 కుటుంబాలు, మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వారిని శాలువా కప్పి టిడిపి పార్టీలోకి కాల్వ శ్రీనివాసులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాల్వ శ్రీనివాసులు ప్రసంగిస్తూ రాయదుర్గం ప్రజల ఇళ్ల దగ్గరకు వెళ్లి ఓట్లు వెయ్యమని అడిగే హక్కు తెలుగుదేశం పార్టీకే ఉందని ఆయన అన్నారు. గత నాలుగున్నర సంవత్సరాల వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలు తిప్పి కొట్టడానికి ఎదురుచూస్తున్నారని, త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును ఎన్నుకోవడానికి రాష్ట్ర ప్రజలంతా, పార్టీలకు అతీతంగా ప్రజల ఓటుతో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. డి హీరేహాళ్ మండలంలో పలు గ్రామాలలో నుండి పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరడంతో మండలంలోని వైసీపీ పట్టు కోల్పోయిందన్నారు. వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి వైసిపి నాయకులు వలస బాట పట్టడంతో అదోగోచరంగా వైసిపి నాయకులు విలవిలలాడుతున్నారు. రాయదుర్గం అభివృద్ధికు, ప్రజలకు, పార్టీలకు



అతీతంగా అందుబాటులో ఉండి రాయదుర్గం అభివృద్ధికు తోడ్పడతానని మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు ప్రజలకు తెలిపారు. అనంతరం పార్టీలో చేరిన వసగుడ్డం నాయకులు మాట్లాడుతూ గత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో మా కుటుంబాలకు ఇలాంటి సంక్షేమ పథకాలు కానీ, ఇతరత్రా ప్రభుత్వ పథకాలు అరకొరగా అందడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరమన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం జనసేన పార్టీ అధ్యక్షుడు కరేగౌడ మంజునాథ్, రాయదుర్గం రూరల్ కన్వీనర్ హనుమంతప్ప, డి హీరేహాల్ మండలం కన్వీనర్ ఎం హనుమంత్ రెడ్డి, మురడి ఎంపీటీసీ గంగాధర్, ఎంపీటీసీ మొండి మల్లికార్జున రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కాదలూరు పటేల్ మోహన్ రెడ్డి, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి కాలవ, జనసేన మంజునాథ్ గౌడ



**కనేకల్లు మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రం శ్రీ చిక్కనేశ్వర స్వామి ఫంక్షన్ హాల్ నందు ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి పోలిట్ బ్యూరో సభ్యుడు కాల్వ శ్రీనివాసులు, జనసేన పార్టీ రాయదుర్గం సమన్వయకర్త మంజునాథ గౌడ పాల్గొన్నారు. హెచ్ ఎల్ సి. లస్కర్ గా విధులు నిర్వహిస్తున్న నాగప్ప, జయమ్మ కుమారుడు మణికంఠ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. తెదేపా నాయకులు సుదర్శన్, కన్వీనర్ లాలేప్ప, ఆది, రాఘవేంద్ర గుప్తా, మిల్లు చంద్రశేఖర గుప్తా, జనసేన పార్టీ మండల కన్వీనర్ రవి కుమార్, బొమ్మనహల్, ఉపాధ్యక్షులు లోకేష్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్టులో సెకండ్ ర్యాంక్ సాధించిన పాఠశాల



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయిలో చిలకలూరిపేటలో ఈ నెల 10, 11వ తేదీలలో జరిగిన చెకుముకి టాలెంట్ పరీక్షల్లో శ్రీ సత్య సాయి జిల్లా ధర్మ వరం లోని సంజయ్ నగర్ లో గల బిఎస్సార్ పురపాలక బాలుగా ఉన్నత పాఠశాల విద్యార్థులు జోగేష్ కుమార్ ఓబులేష్ ఈశ్వర్ రెండవ ర్యాంకును సాధించి బహుమతులను అందుకోవడం జరిగిందని పాఠశాల హెచ్ఎం రాంప్రసాద్ తెలిపారు. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో ఆన్లైన్లో జరిగిన ఈఈఎంటి పరీక్షల్లో పదవ తరగతి విభాగంలో చారు గుండ్ల తులసి కార్తీక్ రెండవ ర్యాంకును సాధించడం జరిగిందని తెలిపారు. అనంతరం హెడ్మాస్టర్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ, తోటి విద్యార్థులు, బోధనేతర సిబ్బంది ఆ విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# చేనేత ఐక్య వేదికను అభివృద్ధి బాటలో నడుపుతాం

**- కన్వీనర్ జయశ్రీ**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస :** చేనేత ఐక్య వేదికను అభివృద్ధి బాటలో నడుపుతామని ధర్మవరం చేనేత ఐక్యవేదిక కన్వీనర్ జయశ్రీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రమి నారాయణ స్వామి దేవాలయంలో జయ శ్రీ అధ్యక్షతన ధర్మవరం చేనేత ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేనేత పరిశ్రమ, పలు సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు పలు సూచనలు, సలహాలు, సమస్యలను తెలిపారు. అనంతరం జయ శ్రీ మాట్లాడుతూ వ్యవసాయం తర్వాత చేనేత పరిశ్రమ రెండవ స్థానంలో ఉందని, అటువంటి చేనేత పరిశ్రమ నాడు కృష్ణ పరిస్థితులను ఎదుర్కొంటుందన్నారు. కులాలకు, మతాలకు, రాజకీయ లకు అతీతంగా చేనేత పరిశ్రమ దేశంలో కొనసాగుతోందని, అటువంటి పరిశ్రమలో ధర్మవరం చేనేత ప్రసిద్ధిగాంచిందని వారు తెలిపారు. నాడు



పట్టణంలో ఆరు కులాలకు చెందిన వారు ఈ చేనేత పరిశ్రమను నమ్ముకొని వందలాదిమంది తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. కానీ ప్రభుత్వాలు వస్తున్నాయి, పోతున్నాయి, చేనేత పరిశ్రమను పూర్తి దశలో అభివృద్ధి చేయలేకపోవడం చాలా బాధాకరమని తెలిపారు. చేనేత పరిశ్రమతో పాటు చేనేతన నమ్ముకున్న వారందరినీ కూడా ఐక్యవేదిక ద్వారా సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా ఈ ఐక్యవేదిక పనిచేస్తుందని తెలిపారు. తొలుత రౌండ్ టేబుల్ సమావేశంలో కన్వీనర్ గా జయశ్రీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐక్యమత్యంతో ఐక్య వేదిక ద్వారా సమస్యలు తప్పక పరిష్కరిస్తామని, చేనేత పరిశ్రమను భావితరాలకు కూడా అందించే దిశలో తాము నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. తదుపరి కామన్ గుడ్ ఫండ్ తో ఐక్యవేదిక కార్యక్రమాలను మునుముందు చేపడుతామని తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని 40 వార్డులలో కమిటీలను ఏర్పాటు చేసి, ఆయా వార్డుల చేనేత సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశలో ముందడుగు వేస్తామని తెలిపారు. చేనేత పరిశ్రమలు నమ్ముకున్న వారిని ఒకే తాటిపై తెచ్చి, అభివృద్ధి బాటలో నడుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిర్రాజు రవి, గిర్రాజు నగేష్, గడ్డం పార్థసారథి, చట్టా లక్ష్మీనారాయణ, శ్రమీనారాయణ స్వామి అధ్యక్షులు వెంకటేశులు, మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ కార్యదర్శి హేమంతు, పోలా వెంకటనారాయణ, మహిళా కౌన్సిలర్ల, చేనేత పట్టుచీరల వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భాజపాలో చేరిన దగ్గుపాటి సౌభాగ్య దంపతులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ పట్టణానికి చెందిన కాక తీయ కమ్మ సేవా సంఘం ప్రతిని ధులు దగ్గుపాటి శ్రీరామ్, ఆయన సతీమణి దగ్గుపాటి సౌభాగ్య భాజపా లో చేరారు. విజయవాడ భాజపా రాష్ట్ర కార్యాల యంలో పార్టీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి ఆధ్వర్యంలో ఆదివారం దగ్గుపాటి సౌభాగ్య దంపతులు భాజపా తీర్థం పుచ్చుకున్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి వారిని కాషాయం కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా నేతృత్వంలోని భాజపా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు దగ్గుపాటి సౌభాగ్య, దగ్గుపాటి శ్రీరామ్ తెలిపారు. త్వరలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాజపా గెలుపే లక్ష్యంగా తమ వంతు కృషి చేస్తామని దగ్గుపాటి దంపతులు తెలిపారు. భాజపా జిల్లా నాయకులు, కార్యకర్తల సమన్వయంతో అనంతపురం జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.

## శుభకార్యాలకు హాజరైన వైసీపీ నాయకులు



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని వైసీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు ఆదివారం జరిగిన పలు శుభకార్యాలకు హాజరయ్యారు. వైసిపి కార్యకర్త ఎంపీటీసీ అవుకు నాగరాజు తమ్ముడు కుమారుడి కేశఖండనకు హాజరై అలాగే మండల కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో జరుగుతున్న వివాహానికి హాజరై మాధవ ప్రేమిక దంపతులను వరా స్వీకరించారు. కాసా చంద్రమోహన్, విఆర్ రాంరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ గుడ్డుమర్, రామ మోహన్, శివప్రసాద్, దూద్వలి తత్తర్ల పాల్గొన్నారు.

## వైభవంగా గోపుర కలశ ప్రతిష్ఠ





**కనేకల్లు, మేజర్ న్యూస్ :** రాయదుర్గం మండలం వేపరాళ్ల గ్రామంలో నూతనముగా శ్రీ కర్రెన్న స్వామి జ్ఞాన విమాన గోపుర కలశ స్థాపన ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కలశ స్థాపనకు కనేకల్ నుండి ఆదిగానపల్లి, కనకనహాల్ వీరి దేవతలు కనేకల్ కోరి ఇంటి పేరు చెందిన వంశస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేపరాల్ల శ్రీ కరెన్న స్వామి, ఆదిగానపల్లి శ్రీ డోనేకల్లప్ప స్వామి, శ్రీ నందవరప్ప స్వామి, హనకనహల్ శ్రీ బగ్గీరప్ప స్వామి దేవతలను అంగరంగ వైభవంగా ఊరేగించారు. జ్ఞాన విమాన గోపుర కలశ స్థాపన శ్రీ కర్రన్న స్వామి శరబింబ ప్రతిష్టాపనం వివిధ పూజా కార్యక్రమం నిర్వహించారు.

## నేడు ఎమ్మెల్యే యాడికి రాక

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రానికి తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సోమవారం యాడికి రానున్నట్లు తెలిపారు. స్థానిక వేములపాడు జాతీయ రహదారి వద్ద ఉన్న మోడల్ స్కూల్ వద్ద 118 మందికి నిరుపేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు.

## నేడు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** సోమవారం ఉదయం 9-45 నిమిషాలకు గుంతకల్లు దొనిముక్కల రోడ్డు, టిడ్కో అపార్ట్మెంట్స్ ఎదురుగా, ఎన్టీఆర్ ఎలిమెంటరీ స్కూల్ పక్కన శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ మరియు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం జరుగునని గుంతకల్లు మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, 21 వార్డ్ ఇంచార్జ్ కే సంపత్ కుమార్ ఆచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు వై వెంకట్రామిరెడ్డి అలాగే చైర్పర్సన్ ఎన్ భవాని, వైస్ చైర్పర్సన్ లు సిబి నైరుతి రెడ్డి, కె మైమూన్ విచ్చేయుచున్నారని, కావున గుంతకల్లు పట్టణ ప్రజలు, ప్రతి ఒక్కరు తప్పక ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.



## నూతన ఇంటి ప్రారంభోత్సవంలో పాల్గొన్న అస్మిత్ రెడ్డి

యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల కేంద్రంలోని నారాయణ కాలేజ్ చెందిన ప్రభుత్వం ఉపాధ్యాయుడు యజ్ఞం శ్రీనివాస్ యాదవ్ లక్ష్మీదంపతులు ఆహ్వానం మేరకు ఆదివారం తాడిపత్రి టిడిపి ఇంచార్జ్ జెసి అస్మిత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం దంపతులకు శారీ గిఫ్ట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చవా గోపాల్ రెడ్డి, రుద్రమ నాయుడు, మధు, రాజు, బొట్టు శేఖర్ తదితరులు హాజరయ్యారు.

## ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన



గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో ఆదివారం ఎస్సై గౌస్ ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా ఎస్ఐ గౌస్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క ఆటో డ్రైవరు రోడ్డు నిబంధనలు పాటిస్తూ, అత్యధికగా ప్యాసింజర్ లు ను ఎక్కించుకోకూడదని, స్పీకర్లు ఉంటే తొలగించుకోవాలని హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీని రక్షించుకునే ప్రయత్నంలోనే కెవిపి అసత్య ప్రచారాలు

మొదటి పేజీ తరువాయి

2014లో ఈ రాష్ట్రాన్ని అన్యాయంగా అనైతికంగా విభజిస్తే తర్వాత అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని 90 శాతం మంది ప్రజలు తిరస్కరించారన్నారు.గత రెండు రోజుల కిందట కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేవిపి రామచంద్ర రావు బిజెపిపై తన వయసు, అనుభవాన్ని మరిచిపోయి అనైతిక వ్యాఖ్యలు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గత పది సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో ఏనాడు పర్యటన చేయక, రాష్ట్ర విభజించి విభజన సమయంలో కూడా పల్లెత్తు మాట కూడా మాట్లాడిన రామచంద్రరావు బిజెపికి సూట్ కేసులు ముట్టాయని మాట్లాడటం సరైనది కాదన్నారు. సూట్ కేసులు మార్చే పార్టీ కాంగ్రెస్ దే అన్నారు. రాష్ట్రంలో తిరుగుతూ అసత్యపు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.విభజన చట్టంలో 80% దాకా పనులు బిజెపి పూర్తిచేయడం రామచంద్ర రావుకి తెలియదా..? రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థత వల్ల, వారి ప్రతిపాదనలు పంపకపోవడం వల్ల లేదా మేమే చేస్తామని వాళ్లు పరిధిలోకి తీసుకోవడం వల్ల ఆగిపోయిన విషయం మీకు తెలియదా..? అని ప్రశ్నించారు. 60 సంవత్సరాలు పైగా కాంగ్రెస్ ఏపీని రాష్ట్రాన్ని పాలించింది ఎందుకు పోలవరం పూర్తి చేయలేదు..? ఇవాళ నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చాక పోలవరానికి నిధులు ఇచ్చి ఆ ప్రాజెక్టును పూర్తి చేసే ప్రయత్నం నరేంద్ర మోడీ చేస్తుంటే దాని మీద కూడా అబండాలు వేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. నరేంద్ర మోడీ స్కిల్ ఇండియా ద్వారా దేశంలో అనేకమైన నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తూ స్వయం ఉపాధి కోసం యువతను ప్రోత్సహిస్తూ అనేకమందికి లోన్లు ఇస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు ఈ దేశంలో ఉన్న నిరుద్యోగులకు స్వయం ఉపాధి కోసం మీరు ఎటువంటి ప్రయత్నం చేయలేదన్నారు. ఎప్పుడైనా సామాన్య ప్రజల గురించి ఆలోచించారా..? ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ దేశానికి చేసినటువంటి ద్రోహం మర్చిపోలేనిదన్నారు.

కేవీపీ రామచంద్ర రావు వారి కుటుంబం ఒకరైన అధికారంలో ఉండాలని ఉద్దేశంతో వైసిపి ప్రభుత్వంతో కుమ్మక్కై ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చి వైయస్సార్ పార్టీని అధికారంలో తెచ్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అవినీతి రాజకీయాలు, కుటుంబ రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీనీ రాబోయే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయడానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అల్లాడి రామచంద్రయ్య, పార్లమెంట్ సంయోజకు లలిత్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవిరెడ్డి లక్ష్మీదేవి అనంతపురం అసెంబ్లీ కన్వీనర్ గొంది అశోక్, బేటి బచావో బేటి పడావో రాష్ట్ర కన్వీనర్ మల్లేశ్వరి, యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అజేష్ యాదవ్, మీడియా అధికార ప్రతినిధి సోమయ్య, చంద్రశేఖర్,చిత్రాల రాజేష్, నాగరాజు, ఈశ్వర్ ప్రసాద్, మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర నిధులతోనే రాష్ట్రంలో పథకాలు అమలు



గోరంట్ల, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో అమలవుతున్న ప్రతి సంక్షేమ అభివృద్ధి పతకాలు కేంద్ర నిధులతోనే నడుస్తున్నాయని బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్, సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ లు అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర బిజెపి పార్టీ చేపట్టిన పల్లెకు పోదాం కార్యక్రమాన్ని మండల పరిధిలోని పాలసము ద్రంలో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రామనికి బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గురించి వివరించడం జరిగింది. అనంతరం సమావేశంలో సత్యకుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న ప్రతి పతకం కేంద్ర నిధులతోనే అమలవుతున్నాయని, వీటిపైన ప్రజలకు అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో వికసిత్ భారత్ కార్యక్రమాన్ని మూడు నెలల క్రితం ప్రారంభించడం జరిగిందని ప్రతి కార్యకర్త పల్లె పల్లెకు తిరిగి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇస్తున్న నిధులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. అమ్మ వందనం పతకం కింద స్త్రీ గర్భం దాల్చినప్పటి నుంచి రూ. 1000లు, ఆసుపత్రికి చేరితే రూ. 4వేలు, తరువాత రూ. 1000లు అందజేస్తు వారి సంక్షేమం కోసం దేశ ప్రధాని నరేంద్రమోడి పాటుపడుతున్నారని సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేశ్ రెడ్డి, మైనార్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు షేక్ నజరుల్లా, అసెంబ్లీ కన్వీనర్ బొట్టు శీనా, మండల అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, దేవేందర్, శంకర్‌రెడ్డితో పాటు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు కేంద్రం మద్దతుపై హర్షం



**కదిరి, మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థా పక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ కు సుప్రీం కోర్టులో కేంద్ర ప్రభు త్వం మద్దతు తెలప డం పట్ల ఎమ్మార్పీఎస్ ఎంఈఎఫ్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగేంద్రనాథ్ మాట్లా డుతూ నవంబర్ 11 న హైదరాబాదు లో మంద కృష్ణమాదిగ నాయకత్వంలో జరిగి న మాదిగల విశ్వరూప మహాసభ కు ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాదిగలకు అండగా నిలబడతా నని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఎస్సీ వర్గీక రణ కోసం కేంద్ర కేబినెట్ సెక్రటరీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయ డంతో పాటు కమిటీ కార్యాచరణ కూడా వేగవంతం చేయడం జరిగిందన్నారు. అంతేకాకుం డా ఎస్సీ వర్గీకరణపై ఈనెల 6,7,8 తేదీల్లో సుప్రీం కోర్టులో రాజ్యాంగ ధర్మాసనం చేపట్టిన విచారణలో కేంద్ర ప్రభుత్వం తరపున అటార్నీ జనరల్ వెంకటరమణిని, భార త సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ని పంపి వర్గీకరణకు అనుకూలంగా ధర్మాసనం ముందు అభిప్రాయం తెల్పడం జరిగింద న్నారు. అంతేకాక ఆం ధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, పంజాబ్ , హర్యానా రాష్ట్రాల తరపున న్యాయవాదులు హాజరై వర్గీకరణకు అనుకూలంగా వాదిం చడం జరిగింది. భారత ప్రధాని నరేంద్ర మోడీకి, భారత హోం మంత్రి అమిత్ షా కి, భారత పర్యాటక శాఖామంత్రి జి.కిషన్ రెడ్డికి, సంకరించిన న్యాయవాదులకు ధన్యవాదములు తెలుపుకుంటు న్నాము. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు ఆనంద్, రమణ, జిల్లా అధ్యక్షులు నాగేంద్ర నాథ్, ఆంజనేయులు, శ్రీనివాసులు, విశ్వ నాథ్, ఆదినా రాయణ ఎమ్మార్పీఎస్, నాగ రాజు నరసింహులు, నాగప్ప, నాగభూష ణం, రామకృష్ణ, ఆంజనేయులు, సూరి తిరుపాల్, తిపన్న, శివనాథ్, మురళి, గౌతమ్, కిరణ్ ,గణేష్, శివ, సిద్దు, గంగరాజు, మహేష్, గంగరాజు, శివన్న,మహేష్, రామచంద్ర, వంశీ, నరసింహులు ,లక్ష్మీనా రాయణ పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ రాష్ట్రశాఖ ఎన్నికల్లో అనంతకు అగ్రస్థానం

### - పదవసారి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన బుటారి నరసింహులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్ర రాజధాని విజయవాడలో ఆదివారం జరిగిన రాష్ట్ర శాఖ ఎన్నికల్లో అనంత జిల్లా ఏపీటీఎఫ్ శాఖకు అగ్రస్థానం దక్కింది.విద్యారంగ అభ్యున్నతికి, ఉపాధ్యాయుల సేవలు,సంక్షేమానికి 30 సంవత్సరాల సుదీర్ఘ రాజీ లేని పోరాటాలు చేస్తూ ఏపీటీఎఫ్ మండల ,జిల్లా, రాష్ట్ర స్థాయిలలో వివిధ హోదాల్లోనూ... ఐక్య కార్యాచరణ ఉద్యమాల్లో నాయకత్వం వహించి సేవలు అందించిన రాప్తాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న బుటారి నరసింహులుని 10వ సారి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నారు. గత 15 సంవత్సరాలుగా రాష్ట్ర కార్యదర్శిగా నరసింహులు నిరంతరంగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బుటారి నరసింహులు మాట్లాడుతూ రాష్ట్రంలో 60 వేల మందికి పైగా సభ్యత్వం ఉన్న ఏపీటీఎఫ్ సంఘానికి సేవలు అందించడం,తన ఇంటిపేరును కూడా ఏపీటీఎఫ్ నరసింహులుగా పిలవబడటం ఎంతో గర్వంగా ఉందని ఆయన తెలిపారు. అనంత జిల్లా ఏపీటీఎఫ్ శాఖను జిల్లా విభజన జరిగినప్పటికీ దాదాపు 6000 మంది సభ్యత్వంతో దాదాపు మూడు దశాబ్దాలుగా అగ్రభాగన ఉంచుతూ విద్యాభివృద్ధికి , ఉపాధ్యాయుల అభ్యున్నతికి పాటు పడుతున్నట్టు తెలిపారు. ఉపాధ్యాయ సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ



ఏపీటీఎఫ్ సమస్యలు పరిష్కారానికి ఎంతటి స్థాయికైనా వెళ్లడానికి ప్రతి కార్యకర్త అందించే సహకారమే నా బలమని తెలిపారు. ఈ ఎన్నికల్లో జిల్లాకు చెందిన గార్లదిన్నె మండలంలో పనిచేస్తున్న కె. సర్దార్ వలిని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా స్థానం దక్కించుకున్నారు. వారి ఎన్నిక పై ఏపీటీఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు రాయల్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎస్.సి రాజుద్దీన్ ,పూర్వ ప్రధాన కార్యదర్శి బి హనుమప్ప, ఉపాధ్యక్షులు బొమ్మయ్య, భాస్కర్ జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్ ,చెన్నకేశవులు, జిల్లా జీవో కమిటీ కన్వీనర్ బాలా రామ మోహన్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కోటిగారి వన్నప్ప,రాష్ట్ర కౌన్సిలర్లు శాం రవి, టి కృష్ణ, రమణ ,తిప్పే స్వామి, జిల్లా నాయకులు సంగప్ప ,బాలాజీ, లక్ష్మి ప్రసాద్ ,టి.నరసింహులు ఎన్నిక పట్ల శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధి లోని అల్లుగుండు గ్రామ పంచాయి తీ రాట్నాలపల్లిలో బీరప్పస్వామి ఆలయంలో పున:ప్రతిష్టా కార్యక్రమంకు ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పాల్గొన్నారు. గ్రామస్తులు సంప్రదాయబద్దంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయానికి తమ వంతు విరాళంగా రూ.50వేలు విరాళం అందించారు. ఎంపీపీ రమణా రెడ్డి 10వేలు, టీచర్ సూర్య నారాయణ రెడ్డి రూ.10 వేలు విరాళాలు అందించారు. గ్రామస్తులు దాతలకు దృశ్యాలవులతో పాటు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. సింగల్ విండో ప్రెసిడెంట్ జయచంద్రా రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు దాసరి శ్రీనాథ్ రెడ్డి, యువ నాయకులు సానేహరినాథ్ రెడ్డి, చంద్రారెడ్డి, శ్రీనివా సులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ మృతదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు..

### - ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనారోగ్యంతో మృతి చెందిన అనంతపురం ఏ.ఆర్ హెడ్ కానిస్టేబు ల్ రాజశేఖర్ ( 729) మృతదేహానికి ఈరోజు ప్రభుత్వ లాంఛనాలతో అం త్యక్రియలు నిర్వహించారు. ఇతను 1992 సంవత్సరంలో ఏపీఎస్పీ విభాగంలో కానిస్టేబుల్ గా చేరారు. 2005 సంవత్సరంలో ఏ.ఆర్ విభాగానికి కన్వర్షన్ అయ్యారు. అప్పటి నుండీ జిల్లా ఏ.ఆర్ విభాగంలో పని చేస్తున్నాడు. ఇటీవలే అనారోగ్యానికి గురై మృతి చెందారు. మృతుడికి భార్య రాధ, కొడుకు సాయి పవన్, కూతురు కీర్తనలు ఉన్నారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజా, ఆర్ ఐ లు హరికృష్ణ, రాముడులు స్థానిక నందమూరినగర్ లో ఉంచిన రాజశేఖర్ మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్థానిక పిల్లిగుండ్ల క్వార్టర్స్ సమీపంలో జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్ , మృతుని బంధువులు బ్యాచిమేట్స్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పూజలుచేసిన కందికుంట దంపతులు

కదిరి, మేజర్ న్యూస్ : శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారిని పల్లకిలో ఊరేగింపు నిర్వహిం చారు. అమ్మవారి పూజా కార్యక్ర మంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సతీమణి కందికుంట యశోదాదేవి లు అమ్మవారిని దర్శించు కున్నా రు. కొబ్బరికాయ సమర్పించి అమ్మ వారిని మొక్కు కొన్నారు.



# జటాయు మోక్షఘాట్,గుప్తకామేశ్వరి ఆలయ పనులు పునరుద్ధరణ

## - ఆలయ పనులను ప్రారంభించిన చైర్మన్ రమానందన్

లేపాక్షి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన లేపాక్షి గ్రామంలో పురాతనమైన శ్రీ దుర్గా పాపనాశేశ్వర వీరభద్ర స్వామి ఆలయం సమీపంలోని జటాయు మోక్ష ఘాట్ పునరుద్దీకరణ పనులు దాదాపు పది సంవత్స రాల క్రితం అద్దాంతరంగా నిలిచిపోవడంతో దాన్ని పట్టించుకునే నాధుడే లేకుండా గాడ్ చుట్టూ పిచ్చి మొక్కలు, ముళ్లపదల మాయమై పోయింది. ఈ విషయాన్ని తెలుసుకున్న లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కర్ణం రామానందన్ తన సొంత నిధులతో ఆ ప్రదేశంలోని పిచ్చి మొక్కలను, ముళ్లపదలను తొలగింపు కార్యక్రమాన్ని ఆదివారం సాయం కాలం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జటాయు మోక్షగాట్ విషయాన్ని కొందరు తమ దృష్టికి తీసుకురా వడంతో వెంటనే రాష్ట్ర మంత్రి ద్వారా టిటిడి చైర్మన్ తో కలవడం జరిగిందన్నారు. టీటీడీ అధికారుల నుండి సానుకూల స్పందన రావడంతో జటాయు మోక్షఘాట్ పునర్నిర్మా ణానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ



ప్రాంతంలో జటాయు మోక్షఘాట్ తోపాటు గుప్త కామేశ్వరి దేవాలయం కోనేరు పనులను పునరుద్ధరి స్తామన్నారు. ఈ జటాయు మోక్షగాట్ వివరాలను ప్రజాప్రతినిధులు, దేవాదాయ శాఖ వారు, గ్రామ పెద్దలతో చర్చించి పర్యాటకులకు ఆకర్షణీయంగా ఉండే విధంగా తీర్చిదిద్దుతామని. లేపాక్షి ఆలయానికి వచ్చే పర్యాటకులకు అక్కడినుండి మోక్షగాట్ దర్శనానికి రావడానికి అనుకూలంగా లేపాక్షి నుండి మోక్షగాటు వరకు రహదారిని చెక్క దిద్దామని బోర్డులను నిర్మిస్తామని ఆయన పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అప్పటికి దేవాలయ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు నడుస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అంజన్ రెడ్డి,వైసిపి నాయకులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి,జేఏసీ సభ్యులు రాంప్రసాద్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత జనసేన, టీడీపీలతోనే సాధ్యం

## - జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : మహిళా సాధికారత జనసేన టిడిపి లతోనే సాధ్యమని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత పేర్కొన్నారు.ఆదివారం ఆమె మహిళల తో మాటామంతి కార్యక్రమంలో భాగంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గం లోని స్థానిక 7వ డివిజన్ నీరుగంటి వీధిలో పర్యటించి మహిళలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేన టీడీపీ పార్టీలకు ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని అభ్యర్థించారు. వైకాపా ప్రభుత్వం మహిళల ఆర్థిక పురోగాభి వృద్ధిని ఏమాత్రం పట్టించుకోలే దని వారి ఆర్థిక ఎదుగుదలకు ఏమాత్రం కృషి చేయకుండా రాష్ట్ర స్థూల ఆదాయం లో మహిళల వాటా ఏమాత్రం లేకుండా చేసారని శ్రీలత మండిపడ్డారు. డ్వాక్రా సంఘాలను నిర్వీర్యం చేసి వారి సాధికారతను దెబ్బతీసాడని జగనన్న పాలవెల్లువ వల్ల మహిళలకు ఒరిగిందని ఏమి లేదని కనుక మహిళలంతా ఈ



విశయాలన్ని గ్రహించాలన్నారు. జనసేన టీడీపీ పార్టీలతోనే మహిళలకు సముచితమైన సాధికారత లభిస్తుందని వారి ఆర్థిక ఆత్మగౌరవం పెంపొందించేందుకు పవన్ కళ్యాణ్ నారా చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకుంటారని అన్నారు. వీటితో పాటు స్థానిక డివిజన్ లో పందుల స్వైర విహారం చేస్తున్నాయని, గడిచిన నేల నుంచి మంచినీరు ఏమాత్రం రావడం లేదని అయినప్పటికీ స్థానిక వైకాపా కార్పొరేటర్ ఏమాత్రం పట్టించుకోవడం లేదని అన్నారు ఈ కార్యక్రమంలో వీర మహిళలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

## - శింగనమల నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రావణిశ్రీ

**శింగనమల మేజర్ న్యూస్** : మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు కు గ్యారెంటీ.... కార్యక్రమం ఆదివారం బండారు శ్రావణిశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చేయకుండా ముఖ్యమంత్రి జగన్ కూల్చివేతలతో పరిపాలన ప్రారం భించి నాశనం చేసినాడని తెలిపారు. రాష్ట్రంలో కుంటుబడిన అభివృ ద్ధిని తిరిగి అభివృద్ధి చేసే సత్తా చంద్రబాబునాయుడు కి ఉందని అన్నారు. మినీ మ్యానిఫెస్టోలో పేర్కొన్న మహిళా సంక్షేమ పథకాలు, నీటి కుళాయిలు, బీసీ సంరక్షణ చట్టం, తదితర అంశాల గురించి కర పత్రాలు ఇంటింటికీ శ్రావణిశ్రీ పంపిణీ చేశారు. మహాశక్తి కింద పథకాల పట్ల గ్రామ మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ



నాయకులు, కార్యకర్తలు, మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ సమన్యాయం చేయడమే లక్ష్యం:ఎమ్మెల్యే

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అన్ని వర్గాల వారికి సమ న్యాయం చేయడమే వైఎస్ఆర్సిపి ప్రభుత్వం యొక్క ముఖ్య లక్ష్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా చేనేత ప్రముఖుడు బోడగల శంకర్ వారి అనుచర వర్గం వెయ్యి మంది వైఎస్ఆర్సిపి పార్టీలో చేరారు. తొలుత బోడుగల శంకర్ వారి అనుచర వర్గం దాదాపు 100 మోటార్ బైకులలో బైక్ ర్యాలీ నిర్వహిస్తూ కేతిరెడ్డి స్వగృహానికి చేరుకున్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో బోడగల శంకర్ వారి అనుచర వర్గం వారు దాదాపు 1000 మంది వైఎస్ఆర్సిపి పార్టీలో చేరగా, వారందరికీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీ కండువాను కప్పి ఘనంగా స్వాగతించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ ప్రభుత్వము చేయని అభివృద్ధి కార్యక్రమాలను నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేయడం వల్లనే రాష్ట్ర ప్రజలు పార్టీపై విశేష అభిమానాన్ని చురగొలుపుతూ ఉండడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కూడా మరోసారి వైఎస్ఆర్సిపి పార్టీకి అధిక మెజార్టీని తో గెలిపించాలని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో చాక్లెట్ల సూరి, బ్యాల పార్థ, పల్లా శేఖర్, జింక బాబు, గొడ్డుమర్రి పోతులయ్య, చెన్నా లక్ష్మీనారాయణ, ఓబులేసు, నిమ్మలమోహన్, భాస్కర్, శిలా నారాయణ, మధుసూదన్ నాయుడు, రాఘవేంద్ర, భరత్, రాము, నిమ్మల మోహన్ తదితర కుటుంబాలు తో దాదాపు 1000 మంది చేరడం జరిగిందని వారు తెలిపారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి బాటలో తాను నడుపుతానని, తనకు మరోసారి



నియోజకవర్గంలోని ప్రజలకు సేవలు అందించడానికి నా అభివృద్ధిని చూసి ఓటు వేయాలని వారు పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారందరూ కూడా పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ సైనికుల తమ పనులను కొనసాగించాలని తెలిపారు. వైఎస్సార్సీపి పట్టణ అధ్యక్షులు నీలూరి ప్రకాష్, కోటిరెడ్డి బాలిరెడ్డి, మాధవ నాగరాజు, సచివాలయ కన్వీనర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసులురెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరాం రెడ్డి, కౌన్సిలర్లు కడప రంగస్వామి, శంకర తేజేశ్వర్, పురుషోత్తం రెడ్డి, బ్రహ్మయ్య ఆచారి, ఉడుముల రామచంద్ర, రాయపాటి రామకృష్ణ, బై మూతక రమణ, అమిర్ భాష, కత్తే పెద్దన్న, బడన్న పల్లి కేశవరెడ్డి, బాలం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ పూరించిన శంఖారావం..జగన్ ప్రభుత్వ పతనానికి నాంది

**-తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణ కేంద్రంలోని కార్యాలయం నందు సవితమ్మ మాట్లాడుతూ రాష్ట్రాన్ని గత ఐదు సంవత్సరాలుగా పట్టిపీడిస్తున్న రాక్షసులు జగన్మోహన్ రెడ్డి అని రాక్షస పాలన్ నుండి రాష్ట్రాన్ని విడిపించేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన శంఖారావం అన్నారు. గత ఐదు సంవత్సర కాలంలో రాష్ట్రంలో ఉన్న అన్ని వనరులను దోచుకుని అన్ని రంగాల వారికి అన్యాయం చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిది అని జగన్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలపై అరాచక పాలనపై గొంతు ఎత్తి ప్రజలకు మద్దతుగా లోకేష్ నిలిచారన్నారు. యువగలం పాదయాత్ర ద్వారా ప్రతి జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి నేతలు అవినీతి అన్యాయానికి వ్యతిరేకంగా 220 రోజుల పాటు 3123 కిలోమీటర్ల మేరకు పాదయాత్ర చేశారని, జగన్ రెడ్డి ప్రభుత్వంలో బాధితులుగా మారిన అన్ని వర్గాల ప్రజలకు పాదయాత్ర ద్వారా నారా లోకేష్ భరోసా ఇచ్చారని తెలియచేశారు. రానున్న 40 రోజులు పాటు 120 నియోజకవర్గాలు ఈ యాత్ర సాగుతుందని నేటి నుంచి ఉత్తరాంధ్ర నుంచి ప్రారంభమైందని ఈ కార్యక్రమం ద్వారా కార్యకర్తలు లోకేష్ తో నేరుగా తమ ఆలోచనలు పంచుకునే అవకాశం ఉందని నారా లోకేష్ శంఖారావంతో వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ఘోర పరాజయం ఖాయమని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని సవితమ్మ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వెంకటరమణ మాజీ సింగిల్ విండో అధ్యక్షులు డివి ఆంజనేయులు, ఎర్రమంచి మాజీ సర్పంచ్ సోము, మాగే చెరువు సర్పంచ్ నరసింహులు, త్రివేంద్ర నాయుడు, శ్రీనాథ్ చౌదరి, పురుషోత్తం నాయుడు, కొనాపురం సుబ్బు, కేతగానిచేరువు లోకేష్, వాసుదేవరెడ్డి అంజినప్ప, సానిపల్లి వెంకటేష్, ఆది, తదితరులు పాల్గోన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత ప్రవేశాలు

**- ఎంఈఓ లు గోపాల్ నాయక్, రాజేశ్వరి దేవి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణ గ్రామీణ ప్రాంతాలలో గల ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వ జీవో నెంబర్ 24/26-2-2023 ప్రకారం 25 శాతము ఉచిత ప్రవేశాలు కల్పించాలని ఎంఈఓ-1. రాజేశ్వరి దేవి, ఎంఈఓ-2. గోపాల్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ జీవో ప్రకారం తప్పనిసరిగా ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ, హెచ్ఐవి వికలాంగులకు తప్పనిసరిగా ఒకటవ తరగతిలో ప్రవేశాలు కల్పించాలని తెలిపారు. ఈనెల 12వ తేదీ నుంచి ఆన్లైన్లో దరఖాస్తులు పంపుకోవాలని తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తులు పూర్తి అయిన తర్వాత, ప్రభుత్వ ఆదేశాల మేరకు లాటరీ పద్ధతిన విద్యార్థులను ఎంపిక చేయబడునని, ఏప్రిల్ 16వ తేదీన తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం తప్పనిసరిగా జీవో నెంబర్ 24 అమలు చేయాలని వారు తెలిపారు. నిర్లక్ష్యము కానీ, ఫిర్యాదులు గాని అందితే కఠిన చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలకాలని తెలిపారు.

## నేడు పోలేపల్లిలో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట



**రామగిరి మేజర్ న్యూస్:** సత్య సాయి జిల్లా రామగిరి మండలం పోలేపల్లి గ్రామంలో నేడు శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట వేడుకలు జరుగుతాయని పోలేపల్లి రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్వహకులు తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు మూడు రోజులపాటు జరుగుతాయని నేడు గంగపూజ దీపారాధన మహాగణపతి పూజతో వేడుకలు ప్రారంభమవుతాయని తెలిపారు. అలాగే గ్రామం నందు అమ్మవారి భజనలతో గ్రామోత్సవం జరుగుతుందని తెలిపారు. మంగళవారం నాడు మాతృక పూజ కలశస్థాపన, నవగ్రహ మండపారాధన మొదలైన వంటి పూజలు వేద పండితుల చే జరుగుతాయని తెలిపారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆలయ వర్గాలు తెలిపారు.

మైనార్టీల అభివృద్ధికి తెదేపా కట్టుబడి ఉంది

## తెదేపా ఆధ్వర్యంలో యాసిన్‌సూరా ఫోటో ఫ్రేమ్‌ల పంపిణీ



**ధర్మవరం మేజర్ న్యూస్ :** మైనార్టీల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గం అభ్యర్థి పరిటా లశ్రీరామ్ ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణ మైనార్టీ నాయకులు 37వ వార్డు టీచర్స్ కాలనీ, కొత్తపేట కాలనీలలో యాసిన్ సూర (ఖురాన్‌లోని ఒక శ్లోకం) ఫోటో ప్రేమ్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెదేప నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మైనార్టీల అభివృద్ధికి కట్టుబడి ఉందని ఈ రాష్ట్రంలో ఒక్క తెదేపా ప్రభుత్వ హయాంలోని మైనార్టీలకు సముచిత గౌరవం లభించిందని తెదేపా నాయకులు అన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని సాగనంపడానికి మైనార్టీ సోదరులందరూ ఏకమై వైయస్సార్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలని తెదేప నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పని కుమార్, నాగూరు హుస్సేన్ రాళ్లపల్లి షరీఫ్, బిబి, అత్త రహీం భాష, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పార్టీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

**- జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి పార్టీ కార్యకర్త సైనికుడలా పని చేసినప్పుడే, పార్టీ అభివృద్ధి చెందుతుందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధు సూదన్ రెడ్డి పేర్కొ న్నారు. ఈ సందర్భంగా పట్ట ణంలోని చిలకం వారి స్వగృహంలో 36వ వార్డు కొత్తపేటకు చెందిన పది కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీలో చేరిన వారు షేక్ మహబూబ్ బాషా, దేవరకొండ సాంబశివ, షేక్ చాంద్ బాషా, దేవరకొండ కాశి, బోయ నాగేష్, వసంతం నాగేష్ ,దాసరి కిరణ్ తదితరులకు చిలకం మధుసూదన్ రెడ్డి పార్టీ కండువా వేసి ఘనంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల కోసం నిరంతరం తాను అందుబాటులో ఉంటానని ఏ ఆపద వచ్చిన ఆదుకుంటానని వారు హామీ ఇచ్చారు. అదేవిధంగా జనసేన పార్టీని గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నిర్మించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షులు గొట్లూరు జీవి, కార్యనిర్వాహన కమిటీ సభ్యులు పేరూరు శ్రీనివాసులు, బండ్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం దూసుకెళ్లి ఇద్దరు బాలురకు గాయాలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ద్విచక్రవాహనం దూసుకెళ్లి ఇద్దరు బాలురు గాయపడ్డ ఘటన మండల పరిధిలోని తమ్మెనాయనపల్లిలో చోటు చేసుకుంది. బాధిత బాలుర కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు ఆదివారం నాగేంద్ర, చంద్రశేఖర్ అనే ఇరువురు బాలురు ఆడుకుంటుండగా అదే సమయంలో ఓట్టిపల్లి నుంచి ద్విచక్రవాహనంలో వచ్చిన వారు బాలురపై దూసుకెళ్లడంతో తీవ్రంగా గాయపడటం జరిగిం దన్నారు. గాయపడ్డ బాలురలను వైద్య చికిత్స కోసం గోరంట్ల ప్రభుత్వా సుపత్రికి తరలించగా వైద్య సలహా మేరకు మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వా సుపత్రికి తరలించారని, స్థానిక పోలి స్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లుగా వారు తెలియజేశారు.



# సీఎం జగన్ మహిళ పక్షపాతి : మంత్రి ఉషశ్రీ



**సోమందేపల్లి, మేజర్ న్యూస :** డ్వాక్రా సంఘాల మహిళల రుణాలు నాలుగు విడతల్లో మాఫీ చేస్తానని ఇచ్చిన హామీని సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నెరవేర్చారని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, సమన్వయకర్త ఉషా శ్రీ చరణ్ తెలిపారు. మండల కేంద్రమైన సోమందేపల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వైఎస్సార్ ఆసరా నాల్గో విడత చెక్కులను పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ అక్కాచెల్లెమ్మలకు అండగా నిలిచి ఆర్థిక భరోసా కల్పించిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ను మరో మారు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని చెప్పి పొదుపు మహిళలను టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మోసం చేశారని అన్నారు. ఇప్పటికే అమ్మ ఒడి పేరిట రూ.15వేలు, వైఎస్సార్ చేయూత ద్వారా రూ.18,500లు మహిళల ఖాతాల్లోకి జమ చేస్తూ ఆర్థికంగా అందుకుంటున్నారని గుర్తు చేశారు. సచివాలయ వ్యవస్థ ద్వారా 1.6 లక్షల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు, 2.5లక్షల మందికి వాలంటీర్లుగా తమ ప్రభుత్వం వచ్చిన ఏడాది లోనే ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 6వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కానున్నాయన్నారు. సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధికి సమాప్రధాన్యత ఇస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనితీరు ను జీర్ణించుకోలేక పచ్చ మీడియా బురద జల్లుతోందని అన్నారు. ప్రతి పక్షాలైన టీడీపీ, జనసేన కూటమి ఎన్నికల సమయం అబద్ధపు హామీలతో మీ ముందుకు వస్తారని తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీ.డీ నర్సయ్య, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ కన్వీనర్ వెంకట రత్నం, జెడ్పీటీసీ అశోక్, ఎంపీపీ గంగమ్మ, వైస్ ఎంపీపీ వెంకట నారాయణ రెడ్డి, సర్పంచ్ లు గంగాదేవి, అంజి నాయక్, రామాంజి, జీలాన్ ఖాన్, లలితమ్మ, నిర్మలమ్మ, ఎంపీటీసీ లు ఈశ్వరయ్య, నాగప్ప, నాగభూషణం రెడ్డి, ఈఓఆర్డీ నాగరాజు రావు, ఏపిఎం రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



## పండిట్ దీన్‌దయాళ్‌కు
# భాజపా శ్రేణుల ఘన నివాళులు

మడకశిర మేజర్ న్యూస్ : ఏకాత్మ మానవతావాదం సిద్ధాంతకర్త, అంత్యో దయ భావన రూపకర్త పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 56 వ వర్థంతి వేడుకలను కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ చంద్రశేఖర్ నేతృత్వంలో ఆదివారం పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. దయల్ వర్థంతిని పురష్కరించుకొని పెనుగొండ రోడ్ లో ఉంటున్న సుకన్య ఆసుపత్రి ఆవరణం సమీపంలో పార్టీ కార్యంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ నాటి జనసంఘ్ అధ్యక్షులు దీన్ దయాళ్ , ఆదర్శంతో నేటి కేంద్ర మోదీ సర్కారు సంక్షేమ పథకాలకు స్ఫూర్తిప్రదాత నిలిచారని కొనియాడారు. వర్థంతి సందర్భంగా తొలుతల్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమం లో కిసాన్ మోర్చా అసెంబ్లీ ఇంచార్జ్ కె.ఆర్. వి. గుప్తా ,టీచర్ సెల్ల్ జిల్లా కన్వీనర్ లక్ష్మీనారా యణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజు,జిల్లా మార్కెట్ కమిటీ కన్వీనర్ సుబ్బారాయుడు,కిసాన్ మోర్చా మండల అధ్యక్చులు నారాయనప్ప,పట్టణ ఉపాధ్యక్షుడుబానుదాస్ ,నరసింహప్ప, విరుపాక్చి, పెన్నప్ప, మాటం లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే దుద్దుకుంట



అమడగూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని జవకల గ్రామానికి చెం దిన అశ్వర్థ కుమార్తె, జెకెపల్లి గ్రామానికి చెందిన ఈశ్వరప్ప కుమారుడు వివాహా నికి ఆదివారం పుట్ట పర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వ దించారు. వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్సీపి కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, సర్పంచ్ ఆదినారా యణ, వైయస్సార్ సిపి నాయకులు నాగరాజు, మండల సచివాల య కన్వీనర్ జయప్ప, సింగల్ విండో అధ్యక్షులు బొట్టు స్వామి, ప్రతాప్ రెడ్డి, లక్ష్మీనారాయణ, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త మృతి : ఎమ్మెల్యే నివాళులు

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలం లోని కొండ్రవారిపల్లికి చెందిన జి.గంగుల ప్ప మృతిని తెలుసుకున్న పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి నాన్న దుద్దుకుంట వెంకట్రామిరెడ్డి పూల మాల వేసి నివాళుర్పించారు. అనంతరం కుటుంబానికి మా అండ ఎల్ల వేలలా ఉంటాయని చెప్పి వారికి ఆర్థిక సహాయం అంద చేశా రు. ఈ కార్యక్రమం లో స కార్యకర్తలు, నాయకులు పాల్గొ న్నారు.



# అధికారంకోసం వైకాపా టీడీపీ పాకులాట

### – హిందూపురంలో ఎమ్మెల్యే విజయం కోసం టిడిపి, వైకాపా ఎత్తుకు పై ఎత్తులు

లేపాక్షి మేజర్ న్యూస్:– ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు అధికారం చేజిక్కించుకునేందుకు ఎత్తుకుపై ఎత్తులు వేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ హిందూపురం నియోజకవర్గ విబ్లాక్ అధ్యక్షు లు రామాంజనేయులు లేపాక్షి అధ్యక్షులు సద్రుద్దీన్ ఖాన్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన లేపాక్షి లో వారు విలేకరు ల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి అధికారం కోసం ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించు కొంటున్నట్లు వారు తెలిపారు. ఈ ఇరు పార్టీల పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం అన్నారు. అధికారం కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నట్లు వారు విమర్శించారు. వైయస్సార్ కుమార్తె షర్మిల కాంగ్రెస్ లోకి రావడంతో ఇరు పార్టీల అధినేతలకు ఓటమి భయం పట్టుకుందన్నారు. దీంతో షర్మిలమ్మ



పై విమర్శలు గుప్పిస్తున్నార న్నారు. షర్మిలమ్మ అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక జగన్, చంద్రబాబు పలు ఇబ్బందులకు గురి అవుతున్నట్లు వారు తెలిపారు. హిందూపురం నియోజకవర్గంలో ఏదో ఒక విధంగా గెలుపొందాలని వైకాపా, పట్టు నిలుపుకునేం దుకు తెలుగుదేశం పార్టీలు తాపత్రయపడు తున్నాయి అన్నారు. హిందూపురంలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుస్తాడని వారు ధీమా వ్యక్తం చేశారు హిందూపురం వైపు చూడని ఎమ్మెల్యే బాలకృష్ణ గత కొంతకాలం క్రితం దాకా కేవలం వైకాపా నేతలకు ఇటీవల కాలంలో హిందూపురానికి పలుమా ర్లు విచ్చేయడం చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ దూకుడుకు భయపడుతున్నారని ఎద్దేవ చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి, గంగాధరప్ప, మోహన్, నరసింహులు, నజమాన్, నూరి, షకీరా, అల్మాస్ తదితరులు పాల్గొన్నారు.

### అనంత సీనియర్ క్రికెట్ క్రీడా పోటీల్లో
# మడకశిర జట్టు ఘనవిజయం

### – మ్యాన్ అఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన అల్తాఫ్

మడకశిర మేజర్ న్యూస్ : ఉమ్మడి జిల్లా కేంద్రం అనంతపురం ఆర్ డి టి క్రికెట్ స్టేడియంలో ఆదివారం జరిగిన అనంత సీనియర్ క్రికట్ క్రీడా పోటీల్లో మడకశిర క్లబ్ క్రీడా జట్టు మూడు పరుగుల తేడాతో విజయం కైవసం చేసుకోందని సీనియర్ క్రికెట్ క్రీడాకారులు డాక్టర్ రవిశంకర్, సాయినాథ్ లు తెలిపారు.ఆదివారం అనంతలో జరిగిన క్రీడా పోటీల్లో మడకశిర క్లబ్ జట్టు కదిరి జట్టుతో తలపడగా తొలుత టాస్ గెలిచిన మడకశిర జట్టు బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణత 20ఓవర్లలో మూడు పరుగుల తేడాతో విజయం సొంతం చేసుకోంది. కాగా మడకశిర జట్టు బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణీత 20 ఓవర్లలో 139 పరుగులు సాధించగా తదుపరి బ్యాటింగ్కు దిగిన కదిరి జట్టు 9 వికెట్లను కోల్పోయి



137పరుగులను సాధించి ఓటమి చవిచూసిందని సీనియర్ క్రికెటర్ డాక్టర్ రవి శంకర్ పేర్కొన్నారు. మొత్తం మీద క్రికెట్ క్రీడా పోటీల్లో సాయి శేఖర్, వెంకట సాయిలు క్రేడలో మెరుగైన ప్రతిభ కనబరచగా, మరో వైపు క్రీడలో అద్బుతంగా రాణించి మాన్ అఫ్ ది మ్యాచ్ ను అల్తాఫ్ స్వంతం చేసుకున్నాడని తెలిపారు. ఇది ఇలా ఉండగా కదిరి జట్టులో రాష్ట్ర స్థాయి లోను, రంజీ క్రికెట్ లోను రాణించిన, అథిరత ఆటగాల్లు నలుగురు క్రీడాకారులు ఈ జట్టులో పాల్గొని ఆడినప్పటికి మారు గ్రామీణ ప్రాంతం మడకశిర గ్రామీణ క్రీడాకారులు వెరవకుండ తలపడి ప్రతిభకు సరిసాటి ఎవరు అని విజయాన్ని సొంతం చేసుకొని క్రీడాభిమానుల మదిని చూరగొన్నారని సీనియర్ క్రీడాకారులు ప్రశంసల వర్షం కురిపించారు.

## ఎంపీడీఓగా బాధ్యతల స్వీకరణ



రొళ్ల, మేజర్ న్యూస్ : ఎన్నికల బదిలీల్లో భాగంగా రొళ్ల ఎంపీడీఓ గా ఉన్న కే అజాద్ కర్నూల్ జిల్లా కు బదిలీ కాగా, రొళ్ల మండల్ పరిషద్ లో పరిపాలన అధికారిగా పని చేస్తున్న ప్రసాద్‌కి పూర్తి అదనపు భాధ్యతలతో ఎంపీడీఓ గా అనంతపురం జిల్లా పరిషద్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి నైదిదేవి నియామక ఉత్తర్వులు జారిచేశారు. ప్రసాద్ రొళ్ల ఎంపీడీఓ గాఆదివారం ఉదయం భాధ్యతలు తీసుకున్నారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ తన వంతు బాధ్యతలను సక్రమంగా నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ప్రసాద్ తెలిపారు.

## నేడు ధ్వజస్తంభం ప్రతిష్టాపన

రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండలంలోని ఏం రాయా పురం పంచాయతీ బంద్రేపల్లి గ్రామం లో సోమవారం బయ లు ఆంజ నేయ స్వామి దేవస్థా నం లో జీర్నోదారము, విమాన గోపురం కళశా, ధ్వజస్తం ప్రతిష్టాపన కార్యక్రమాన్ని బద్రపల్లి గ్రామస్తు లు ఏర్పాటు చేయడమైనది. ఆలయాన్ని విశేష పూలతో అలంకారం చేసి, దేవస్థాన మునకు విద్యుత్ అలంకరణ చేసినారు ప్రతిష్టాత్మక తర్వాత 12 గంటలకు అన్నదాన కార్యక్రమం ఉండను కావున



పంచాయతీలోని భక్తులందరూ ఈ కార్యక్రమానికి హాజరై శ్రీ బయలు ఆంజనేయ స్వామి ఆశీర్వాదం పొందాలని కోరారు..

# పుట్టపర్తి నియోజకవర్గంలో వైకాపాకు భారీ షాక్

- తెలుగుదేశం పార్టీలోకి 200 కుటుంబాలు
- పార్టీలోకి వచ్చిన వారికి సముచిత స్థానం కల్పిస్తాం
- మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** పుట్టపర్తి నియోజకవర్గం లో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని పెడబల్లి పంచాయతీ నుంచి దాదాపు 200 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరాయి. వారికి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆదివారం పెడబల్లి తండాలో జరిగిన కార్యక్రమంలో భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీలోకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందినవారు చేరడంతో ఆ ప్రాంతం మొత్తం పసుపు మయం అయింది. పెడబల్లి తండాకు చెందిన తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీరామనాయక్ ఆధ్వర్యంలో పెడబల్లి తండా తోపాటు గువ్వలగుట్టపల్లి, సుబ్బరాయుని పల్లి, పెడబల్లి, బత్తలపల్లి గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వైకాపా నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరే వారితోపాటు తెలుగుదేశం పార్టీ శ్రేణులు కదిలి వచ్చి ర్యాలీ నిర్వహించాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న పెడబల్లి తండా నుంచి దాదాపు 300 మంది తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వందలాది మందితో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి బస్టాండ్ ప్రాంతం నుంచి బహిరంగ సభ వరకు ర్యాలీ నిర్వహించారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరిన వారికి మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్పతోపాటు మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి, టిడిపి జిల్లా కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ తదితరులు పార్టీలోకి చేరిన వారికి కండువాలు కాపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ వైకాపా అరాచక ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని, పార్టీలోకి కొత్తగా వచ్చిన వారితో తెలుగుదేశం పార్టీ శ్రేణులు సఖ్యతగా ఉండాలని కోరారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి గత ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని భస్టు పట్టించారని వచ్చే ఎన్నికలలో వైకాపాను బంగాళాఖాతంలో కలపాలన్నారు. వైకాపా నుంచి టిడిపిలో చేరిన పూల శివప్ప, ఈడిగ మధు, వెంకటేష్, రామప్ప, లక్ష్మీనారాయణ, జయరాం నాయక్,రవి నాయక్, శంకర్ నాయక్ తదితరులకు పల్లె రఘునాథ్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## 13న నారా భువనేశ్వరి పుట్టపర్తికి రాక



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : ఈ నెల 13న పుట్టపర్తి నియోజకవర్గంలోని పుట్టపర్తి రూరల్ గాజులపల్లిలో మునిమడు గు బావయ్య ,ఓడి చెరువు మండలం గాజు కుంట పల్లి చెందిన మేకల రామచంద్ర కుటుంబాన్ని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి అనే కార్యక్రమంలో బాగంగా చంద్రబాబు నాయుడు ను అక్రమంగా దుర్మార్గంగా జగన్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసు బనాయించి 51రోజులు జైల్లో పెట్టడంతో దాన్ని తట్టుకోలేక చనిపోయిన టీడీపీ అభిమాన కుటుంబాలను ఆమె పరామర్శించి అదుకుంటారనీ మాజీ మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గపు 6 మండలాల టిడిపి కన్వీనర్లు రామాంజనేయులు, విజయ్ కుమార్,శివ శంకర్ , జయచంద్ర ,శ్రీనివాసులు ,రామ కృష్ణ , గోపాల్ రెడ్డి, సర్పంచులు, మాజీ జడ్పిటిసిలు సింగల్ విండో డైరెక్టర్లు టిడిపి కుటుంబ సభ్యులు, మహిళా సంఘాల నాయకురాళ్లు,కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేశ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అభయ ఫౌండేషన్ హైదరాబాద్, నిస్వార్థ ఫౌండేషన్ అనంతపురం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ లలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గత నెలలో ఆన్లైన్ లో పరీక్ష అనంతపురం , సత్య సాయి జిల్లాలలో దాదాపు 600 మంది విద్యార్థులు రాశారు. ఇందులో ఒక్కక్క జిల్లా నుంచి 60 మంది విద్యార్థులను ఎంపిక చేసి 10వ తరగతి పరీక్షలు అనంతరం వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి ఆర్ డి టి సెట్, ఏపీఆర్జేసీ, పాలిటెక్నిక్ మొదలైన ప్రవేశ పరీక్షల కు సన్నద్ధం చేయనున్నట్లు ఆ సంస్థల నిర్వాహకులు తెలిపారు. జిల్లా పరీక్షల విభాగం కమిషనర్ గోవింద్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై ఐ ఎఫ్ సి బోర్డు,



సురక్షిత సాగునీరు ప్లాంటును ను ప్రారంభిం చారు. 120 మంది విద్యార్థులు వేసవి సెలవులు యందు తరగతి నిర్వహించడం లో భాగంగా ఏర్పాటు చేయడం చేశారు. విద్యార్థులకు పూర్తి గా రెసిడెన్సీ మోడ్ లో శిక్షణ తరగతి నిర్వహించుటకు 20 మంది ఉపాధ్యాయులు పూర్తి గా సహాయ సహకారం అందిస్తారని తెలిపారు.

## పెన్నోబులేసుడిని దర్శించుకున్న
# ఎంపీ తలారి రంగయ్య

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని అనంతపురం పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య ఆదివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎంపీ తలారి రంగయ్యను ఆలయ కార్య నిర్వహణా ధికారి కె. విజయ్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులు, అర్చకులు మయూరం బాలాజీ చార్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం మేళ తాళాల నడుమ పార్లమెంటు సభ్యులు ఆలయము చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. అర్చకులు తలారి రంగయ్య, ఆయన కుటుంబ సభ్యుల నామ గోత్రాలపై ప్రత్యేక అర్చనలు జరిపారు. తదుపరి స్వామి ఆశీర్వచనం అందించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. తదనంతరం స్వామి శ్వేత వస్త్రంతో ఎంపీ తలారి రంగయ్యను సత్కరించి, నరసింహ స్వామి చిత్రపటాన్ని అర్చకులు ఆయనకు బహుకరించారు. ఎంపీ తలారి రంగయ్య ఆలయ అధికారి విజయకుమార్ తో మాట్లాడుతూ స్వామి నూతన బ్రహ్మరథం తయారీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. నూతన రథం తయారీలో నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని, సాధ్యమైనంత త్వరలో నూతన బ్రహ్మరథం సిద్ధం చేయాలని ఎంపీ ఆలయ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఎంపీ తలారి రంగయ్యకు స్వామి వారి చిత్రపటం బహూకరిస్తున్న ఆలయ అధికారి

## చేనేతల ఆత్మహత్యలులేని ధర్మవరాన్ని చూడాలి..

- హ్యాండ్ లూమ్స్ ని కాపాడటమే టీడీపీ లక్ష్యం
- నారా భువనేశ్వరి చేనేత సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టారు
- 14న ధర్మవరంలో చేనేతలతో భువనేశ్వరి భేటి
- ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ప్రకటన

ధర్మవరం మేజర్ న్యూస్ : చేనేతల ఆత్మహత్యలు లేని ధర్మవరాన్ని చూడటమే మా లక్ష్యమని తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఈనెల 14న ధర్మవరం రానున్న నేపథ్యంలో చేనేతలతో శ్రీరామ్ సమావేశమ య్యారు. పట్టణంలోని మారుతీ రాఘవేంద్ర స్వామి కల్యాణ మండపం లో జరిగిన ఈ సమావేశంలో టీడీపీ నాయకులు, చేనేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఈనెల 14న ధర్మవరం చేనేతలతో భువనేశ్వరి సమా వేశం కానున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ధర్మవరం చేనేతలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు భువనేశ్వరి దృష్టికి తీసుకెళ్దామన్నారు. ఆమె నుంచి స్పష్టమైన హామీ తీసుకునే విధంగా చేనేతలంతా కలసి రావాలన్నారు. ఇప్పటికే ధర్మవరంలో చేనేతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శ్రీరామ్ అన్నారు. చీరలకు సరైన గిట్టుబాటు ధరలు లేక సబ్సిడీలు అందక అప్పులపాలవుతున్నారని అన్నారు. చాలా మంది అప్పుల బాధలు తాళలేక ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. వారి కుటుంబాలు అనాథలుగా మారారన్నారు. మరికొంత మంది కార్మికులు ఇతర రంగాల వైపు చూస్తున్నారని శ్రీరామ్ తెలిపారు. ఇలాంటి పరిస్థితులన్నీ మార్చాలన్న ఉద్దేశ్యంతోనే తెలుగుదేశం పార్టీ ఇప్పటి నుంచే కార్యా చరణ చేస్తోందన్నారు. చేనేతల ఆత్మహత్యల నివారణ, హ్యాండ్ లూమ్స్ పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తామన్నారు. ఇప్పటికే ఈ అంశాలన్నీ చంద్రబాబు, నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లామని..వారు కూడా వీటిపై స్పష్టమైన హామీలు ఇచ్చారన్నారు. అలాగే ఇప్పుడు నారా భువనేశ్వరి దృష్టికి కూడా ఈ సమస్యలు తీసుకెళ్దామని..14వ తేది జరగబోయే సమావేశానికి పెద్ద ఎత్తున తరలిరావాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వాల్టా చట్టాన్ని కాపాడాలని పేదరైతు ఆవేదన..

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండల కేంద్రంలోని కోడూరు పంచాయతీ పొలంలో సర్వేనెంబర్ 802.1 లో ఒక ఎకరా 56 సెంట్లు భూమి ఉన్నందున బోరు బావి వేసుకొని రైతు మొరంపల్లి శివకుమార్ యాదవ్ తనకు ఉన్న కొంత భూమిలోనే కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే ఆదివారం పక్కనే ఉన్న పొలం యజమాని బోరుబావి తవ్వించడానికి అక్కడికి వచ్చారు. అయితే వాల్టా చట్టం ప్రకారం తమ బోరుబావికి పక్క పొలంలో ఉన్న బోరుబావికి 250 మీటర్లు దూరం ఉండాలని చట్టంలో ఉందన్నారు. అయితే పక్క పొలం రైతు అవేవీ పట్టించుకోకుండా కేవలం 60 మీటర్ల దూరంలో బోరు తవ్వించడం కోసం మొదలుపెట్టాడు. విషయం తెలుసుకున్న రైతు శివకుమార్ యాదవ్ వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇద్దామని చూస్తే ఈరోజు సెలవు దినం ఆదివారం కావడంతో అధికారులు ఎవరూ అందుబాటులో లేరన్నారు. అయితే సామాజిక మధ్యమాల ద్వారా అధికారులకు సమాచారం ఇచ్చాడు. తన సమస్య పరిష్కరించాలని అధికారులకు తన గోడు వెళ్లబోసుకున్నాడు. ఉన్నత అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని ఆ రైతు అధికారులను కోరారు. పక్క పొలం రైతు బోరు వేస్తే తన బోరుబావి ఎండిపోతుందని తాను ఎలా తన



కుటుం బాన్ని పోషించుకోవాలని తన ఆవేదన వ్యక్తం చేశాడు.

# రోషన్న మృతదేహానికి నివాళులర్పించిన దండు

శింగనమల మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలో తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు ఉల్లి నారాయణస్వామి యాదవ్, ఉల్లి శివయాదవ్, తండ్రి ఉల్లి రోషన్న అనారోగ్యంతో ఆదివారం ఉదయం మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు సింగనమల మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో పార్థివ దేహానికి పూలమాల వేసిన వారి కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆ కుటుంబానికి



అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని అధైర్యపడవద్దని ధైర్యంగా ఉండాలని ఏ కష్టం వచ్చినా నేను ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర్, మాజీ ఎంపీటీసీ కుళ్ళాయప్ప బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ టియన్ యస్ యఫ్ రాష్ట్ర కార్యనిర్వహకార్యదర్శి బండి పరుశురాం శింగనమలనియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి తెలుగు యువత మండల అధ్యక్షులు కాయల సురేష్ యాదవ్, మల్లికార్జున, ప్రసాద్ నాయక్,కాయల పాల్గొన్నారు.



# మడకశిర టిడిపిలోకి పలువురు చేరిక

మడకశిర మేజర్ న్యూస్ : మడకశిర టిడిపిలోకి పలువురు చేరారు. చంద్రబా బుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అని వారు పేర్కొన్నారు. ఆదివారం పట్టణం లోని బాలాజీ నగర్ లో వుంటున్న టిడిపి కార్యాలయంలో వైకాపాకు చెందిన హరే సముద్రం మంజున్న, రవికుమార్, విజియన్న , మారుతి ,సరోజమ్మ ,చెనమ్మ లక్ష్మీనరసింహ, లక్ష్మీనరప్ప, మధు , రామంజి, గంగయ్య , మంగమ్మ ,అంజి, భగవంత్ , నరసింహ, దాలమ్మ, మారుతి విజమ్మ, మంజప్పా, రవప్ప, నాగరాజు, తదితర 50 కుటుంబాలు నియోజకవర్గ సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి సమక్షంలో టీడీపీ తీర్థంపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మనోహర్ , మండల కన్వీనర్ లక్ష్మీ నారాయణ, హరే సముద్రం తెదేపా నాయకులు కరీయన్న, మాజీ సర్పంచ్ భీమప్ప,నారాయణప్ప,నరసింహా మూర్తి, జి నాగరాజు,మల్లికార్జున, డాక్టర్ కృష్ణమూర్తి, నవీన్ కుమార,రామంజప్ప, తదితరుల సమక్షంలో పాల్గొన్నారు.